శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## చదువుల తల్లి అలంకారంలో కామాక్షితాయి



**బుచ్చి మే 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా కామాక్షితాయి అమ్మవారు చదువులతల్లి సరస్వ తీదేవి అలంకారంలో హంసవాహనంపైన భక్తులకు దర్శన మిచ్చారు. సరస్వతీదేవి అలంకారంలో వున అమ్మ వారిని దర్శించుకుంటే సాక్షత్తు ఆ సరస్వతీదేవని దర్శించు కున్నట్లేనని పెద్దలు చెబుతున్నారు. కామాక్షితాయి సరస్వ తీదేవి అలంకరించిన తీరు చూస్తే సాక్షాత్తు సరస్వతీదేవి దివినుండి భువికి దిగివచ్చినట్లు అనిపించిందని భక్తులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా లేబూరు శ్రీనివాసులురెడ్డి బ్రద ర్స్, లేబూరి వెంకటరామిరెడ్డి ,లేబూరు రాధాకృష్ణారెడ్డి, లేబూరు సుబ్బరా మిరెడ్డి (రేబాల) వ్యవ హారించారు. తిరుచా ఉత్సవానికి దివంగత శ్రీశైలం మల్లికార్జునశర్మ కుమారులు ఉభయకర్తలుగా వ్యవహారించారు. కార్యక్రమాలను దేవ స్దానం కమీటి చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ దబ్బు గుంట వెంకటేశ్వర్లు, ట్రస్టు బోర్డు మెంబర్లు తిరువాయి పాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, ఆమూ లరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షిస్తున్నారు

**నేడు రావణాసేవ ఉత్సవం** కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుదవారం కామాక్షితాయి రావణాసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తులు స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని ట్రస్టుబోర్డు చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు పిలుపునిచ్చారు.

## వెంగళరావునగర్ శివారు ప్రాంతంలో ఆరు ఇళ్ళలో చోరీలు

**కావలి, మే 15 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్ షిర్డీ సాయిబాబా గుడి వెనుక ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున ఆరు ఇళ్ళల్లో చోరీలు జరగడంతో ఆ ప్రాంతం భీతిల్లిపోయింది. టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రోజు ఒకే రాత్రి ఆరు ఇళ్లల్లో చోరీ జరగడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఆరు ఇళ్లల్లో నగదు, సెల్‌ఫోన్లు దుండగులు చోరీ చేశారు. జంగం తిరుపతయ్య, సత్యవతి, బుజ్జమ్మ, మరో మూడు ఇళ్లలో దొంగలు జొరబడి నగదు, సెల్‌ఫోన్లు చోరీ చేశారు, వెంగళరావునగర్ శివారు ప్రాంతంలో నివసిస్తున్న ఈ ఇళ్ళ కుటుంబ సభ్యులు వేసవి వల్ల ఆరుబయట పడుకోవడంతో దొంగలు ఇళ్ళలోకి జొరబడి నగదు, సెల్‌ఫోన్లు చోరీ చేశారు. బాధితులు టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వెంకటాచలం మే 15 ప్రభాతవార్త** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అత్యంత ప్రాదాన్యాత కల్పిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజక కేంద్రమైన వెంకటాచలం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో విభిన్న ప్రతి భావంతులకు తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి మంత్రి కాకాణి దివ్యాంగులు యాత్రికరణకు ఉపకరణాలు నమోదు కార్యక్రమును ప్రారంబించారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ గత ప్రభుత్వం హయంలో వికలాంగులకు వైకల్యం శాతం ఆదారంగా అతి తక్కువ పింఛన్లు ఇచ్చేవారిని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అదికారం చేపట్టిన తరువాత వికలాంగులకు వైకల్యం శాతం పెంచి 3000 రూ, పింఛన్లు అందజేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వికలాంగులందరికి అవసరమైన ట్రైనీ సైకిళ్లు మోటారు వాహనాలు వినికిడి యాత్రలు మైదలైన పరికరాలు ఎంపీ గురుమూర్తి ప్రత్యేక శ్రద్ద తీసుకోని కేంద్ర ప్రభుత్వ అలింకో సంస్ద సహకారంతో పరికరాలు అందజేయనట్లు తెలిపారు. ఈ వికలాంగులకు పరికరాలు కార్యక్రమును సర్వేపల్లి నియోజకవర్గంలో దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములో అనేక మంది వికలాంగులు పరికరాలు కావాలని తెలపడంతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అదేశాలు మేరకు అవపరమైన వారికి పరిక్షలుచేసి పేర్లు నమోదు చేసి పరికరాలు అందజేస్తామన్నారు. అన్నివర్గాలు సంక్షేమాకోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తు న్నారు.



ఎంపీపి కవిత, విబిన్న ప్రతిబావంతుల శాఖ ఏడి అక్బర్‌అలీ అలింకో సంస్ద ప్రతినిదులు పాల్గోన్నారు.

## పాదయాత్రకు ఎన్నో అవాంతరాలు సృష్టించిన జగన్



**నెల్లూరు మే 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు ఎన్నో అవాంతరాలను జగన్ సృష్టించాడని, గత టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు జగన్ పాదయాత్రకు సహకరించిన దాంట్లో నాలుగోవంతు సహకరించకుండా పాదయాత్రను అడ్డుకునేందుకు జీవో నంబర్-1 ప్రవేశపెట్టాడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్. అబ్దుల్ అజీజ్ విమర్శించారు. సోమవారానికి లోకేష్ చేపట్టిన పాదయాత్ర నూరు రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అబ్దుల్ ఆధ్వర్యంలో వేదాయపాలెం సెంటర్ నుండి గాంధీబొమ్మ వరకు నూరురోజుల విజయవంత పాదయాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు పాదయాత్రతో ప్రజల సమస్యలను తెలుసుకోగలిగారన్నారు. ప్రాంతాలవారీగా గ్రామాల వారీగా విభిన్న సమస్యలు ఉంటాయని, వాటిని పాదయాత్ర ద్వారానే తెలుసుకోగలరని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని పాలించాలనుకునే నాయకుడు పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకోవడం ఆయన ధర్మమని, చంద్రబాబునాయుడు తెలివి, అనుభవం, యువశక్తి లోకేష్‌బాబుతో మన రాష్ట్రానికి స్వర్ణయుగం రానుందన్నారు. గతంలో ఎంతోమంది నాయకులు పాదయాత్ర చేశారని, లోకేష్ చేస్తున్న పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్లుకి ఒక శిలాఫలకం వేసి తాను ఇచ్చిన హామీలను శిలాశాసనం చేసిన ఏకైక నాయకుడన్నారు. నూరు కిలోమీటర్ల దారిలో ప్రజలు కోరిన వాటిని కేవలం వందరోజుల్లో అధికారంలోకి వెంటనే తీరుస్తామని తెలిపారు. నేటికీ 12 శిలాఫలకాలు వేశామని అలాగే నాలుగువే కిలోమీటర్లకి నాలుగువందల శిలాఫలకాలు వేస్తామన్నారు. ప్రజలకు మోసు హామీలు ఇవ్వడం వెన్నుపోటు వాగ్దానాలు చేయడం మాత్రమే చూశామని, అయితే దృఢమైన వాగ్దానాలు చేసిన వ్యక్తి లోకేషన్నారు. వందరోజుల్లో ఇచ్చిన హామీలు తీర్చకపోతే నిలదీసే హక్కు ప్రజలకు ఉందన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీని గెలిపించాలని యువత మూకుమ్మడిగా కంకణం కట్టుకున్నారన్నారు. ఎమ్మెల్సే ఎన్నికల్లో టీడీపీ గెలవదని ఎగతాళి చేశారని అయితే 105నియోజకవర్గాల్లో టీడీపీ ఘన విజయం సాధించిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని 100శాతం పూర్తి చేస్తామని హామీలు ఇస్తామని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దొడ్డపనేని. రాజానాయుడు, మన్నెం. పెంచలనాయుడు, సాబిర్‌ఖాన్, జలదంకి. సుధాకర్, కంటే. సాయి, మేకల. నరేంద్రరెడ్డి, కనపర్తి. గంగాధర్ భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పవన్ పవర్‌స్టార్ కాదు.. ప్యాకేజీ స్టార్



**కోవూరు, మే 15ప్రభాతవార్త** : కాపు కులాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబుకు జనసేనను తాకట్టు పెట్టి కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకున్న పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ కాదని.. ప్యాకేజీ స్టార్ అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కోవూరు పంచాయతీలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగాను అన్యాయంగా చంపించిన వ్యక్తి చంద్రబాబేనని రాష్ట్ర ప్రజానీకంకు తెలుసన్నారు. అటువంటి వ్యక్తికి జనసేన పార్టీని తాకట్టు పెట్టిన పవన్ కళ్యాణన ప్యాకేజీ స్టారేనని పేర్కొన్నారు. తనను ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతానని పవన్ కళ్యాణ్ అన్నారని, దమ్ముంటే కోవూరుకు రా.. తేల్చుకుందాం .. నన్ను చెప్పుతో కొడుదువు రా అని సవాల్ విసిరారు. కేవలం కోట్లాది రూపాయల డబ్బులకు అమ్ముడుపోయిన పవన్ కళ్యాణ్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. కేవలం చంద్రబాబు దత్తపుత్రుడుగా ఆయనను ఆడించే విధంగా రెండు నెలలకొకసారి విజయవాడకు వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వాన్ని, జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటికైనా అన్న చిరంజీవిని చూఇ నేర్చుకోవాలని హితవు చెప్పారు. ఆ కుటుంబంలో పవన్‌కళ్యాణ్ చెడపుట్టారన్నారు. జనసేన పార్టీ 25 సీట్లకు ఆశపడి ఆ పార్టీని కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకుని చంద్రబాబు నాయుడుకి తాకట్టు పెట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. నీ పార్టీ నేతలు, నీ అభిమానులు నిన్ను తిట్టే రోజు దగ్గరలో ఉందన్నారు. అసలు పిచ్చి వేషాలు, కోతి గంతులు వేసే పవన్ కళ్యాణ్ రాజకీయాలు కాదు కదా.. సినిమాలకు కూడా పనికి రాదని ఎద్దేవా చేశారు. అసలు రాష్ట్రంలో జనసేన పార్టీ ఉందా అని ప్రశ్నించారు.

– మృద్రగడ కుటుంబాన్ని ఏనాడైనా పరామర్శించావా.. కాపు కులానికి చెందిన నిజాయితీ పరుడు ముద్రగడ కుటుంబాన్ని గత ప్రభుత్వంలో చంద్రబాబు ఆదేశాల మేరకు పోలీసులు వారి కటుంబ సభ్యులను కాళ్లతో చేతులతో తన్నుకుంటూ తీసుకుని వెళ్తుంటే ఆ కుటుంబాన్ని ఏనాడైనా నీవు పరామర్శించావా అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశ్నించారు. అప్పుడు పవన్‌కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నాడని ప్రశ్నించారు. మంచి వ్యక్తి అయిన ముద్రగడ పద్మనాభంను తమ పార్టీకి సంబంధించిన నేతలు వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన సంగతి అసలు పవన్ కళ్యాణ్‌కు తెలుసా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పవన్‌కళ్యాణ్ జగన్‌మోహన్‌రెడ్డిపైనా, ప్రభుత్వంపైన విమర్శలు మానుకోవాలని హితవు చెప్పారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అని ఇప్పటికే ప్రజలు తీర్మానించారు. కోట్లాది రూపాయల సూట్‌కేసులకు అమ్ముడుపోయిన పవన్ కళ్యాణ్ నీతి మాటలు మానుకోవాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిరాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, డీఎల్‌డీప డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ కె. అనిల్‌బాబు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వివిధ శాఖల ఏఈలు జగదీష్, పరమేశ్వరలింగం, వెంటేశ్వర్లురెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, నేతు చిరంజీవి, కె. ప్రసాద్, అంజన్‌రావు, సుబ్బారెడ్డి, కృష్ణయ్య, సీహెచ్ ప్రసాద్, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నిబంధనలు ప్రకారం నిర్ణీత గడువులో గా పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్, మే15, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. తిక్కన ప్రాంగణంలోని కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనా ధ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ సోమవారం ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ అర్జీలను సంబంధిత అధికారులకు ఇచ్చి నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని అర్జీదారుల కోసం తిక్కన ప్రాంగణంలోని కూర్చోవడానికి వీలుగా కుర్చీలు ఏర్పాటు చేయించారు. అనారోగ్యంతో ఓ మహిళ వీల్‌చైర్‌లో కలెక్టర్‌కు విజ్ఞాపన ఇవ్వడానికి రాగా ఆమెను గమనించిన కలెక్టర్ ఆమె వద్దకే వెళ్లి అర్జీ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిందస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినప్పుడు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందనలో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీచేసి పరిష్కరించాలన్నారు. ఒకే సమస్య కోసం ఎక్కువ మందిగ్రూపుగా రాకుండా ఇద్దరు లేదా ముగ్గురు వచ్చి స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చి మిగిలినవారికి కూడా అవకాశం కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏపిడి, జెడ్పిసిఇఓ, డిఇఓ, డిపిఓ, జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ, డిసిహెచ్‌య స్, డిసిఓ, మెప్మా పిడి, డియస్ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కావలిలో హోరెత్తిన టిడిపి యువగళం సంఘీభావ పాదయాత్ర !



**కావలి, మే 15 ప్రభాతవార్త** యువనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కావలిలో సంఘీభావ యాత్ర పసుపు జెండాల రెపరెపల మధ్య నేతల, కార్యకర్తల నృత్యాల, కేరింతలతో హోరెత్తింది. ఈ పాదయాత్ర కావలి టిడిపి కార్యాలయం నుండి ప్రారంభమై అంబేద్కర్‌నగర్, శివాలయం వీధి, కృష్ణుడు బొమ్మ సెంటర్, ఐదులాంతర్ల సెంటర్ ట్రంకురోడ్డు మీదుగా ముసునూరుకు చేరింది. ఈ సంఘీభావ పాదయాత్రలో డిజె సౌండ్లు, ప్రతి సెంటర్‌లో బాణాసంచాతో నృత్యాలు, సంబరాలు నిర్వహించి కావలి ప్రజల్ని ఆకర్షించారు. భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నారు. సైకో జగన్ పాలన పోవాలని... సైకిల్ పాలన రావాలని నినాదాలు చేశారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాటలను రూపొందించి పాదయాత్రలో వినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నేతలు ఏగూరి చంద్రశేఖర్, మాలేపాటి నాగేశ్వరరావు, మొగిలి కల్లయ్య, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఉప్పుటూరి బాలగురుస్వామి, దేవకుమార్ మాదిగ, మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, శానం హరి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. పలు దేవాలయాల వద్ద మాలేపాటి టెంకాయ కొట్టి నారా లోకేష్ పాదయాత్ర ద్విగ్విజయం కావాలని ప్రార్దించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగించాలని కార్యకర్తలు నినాదాలు చేశారు.

## పోలీసు అధికారులను తప్పు బడితే ఊరుకోము



**నెల్లూరు కార్పొరేషన్, మే15, ప్రభాతవార్త** పోలీస్ అధికారుల కాళ్ల సందుల్లో ఒక పార్టీ నేత కావాలని దూరి అతను చేస్తున్న రాద్ధాంతాన్ని ఆర్‌పిఐ పార్టీ నేతలు ఖండించారు. సోమవారం స్థానిక గాంధీ బొమ్మ ఆర్‌పిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఆయన నెల్లూరు పార్లమెంట్ ఆర్‌పిఐ అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ ఇటీవల కావలిసీఎం పర్యటన బిజెపి నేత చేసిన అఘాయిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజమైన ఉద్యమకారులకు తలవొంపులు తెచ్చిన ఆ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారిపై ఆరోపణలు చేస్తుంటే పోలీస్ అసోసియేషన్ ఎందుకు మౌనంగా ఉందో అర్థంకాని ప్రశ్నగా మారిందన్నారు. అవగాహన లేని నేతలని పక్కన పెట్టుకుని ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. అవగాహన నేతలు లేని రాజకీయ మైలేజ్ కోసం చేస్తున్న ఆరోపణలు తప్ప మరొకటి కాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోవూరు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాలకొండయ్య, ఉప్పులూరు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీని సస్పెండ్ చేయాలి



నెల్లూరు మే 15, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా కావలి డిఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి. సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి. ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి. భరత్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాకసిరి. ఫణిరాజు ఆధ్వర్యంలో కావలి సీఎం పర్యటనలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు మొగరాల. సురేష్‌ను అతి కిరాతకంగా డిఎస్పీ వెంకటరమణ రెండు కాళ్ళ మధ్య సురేష్ మెడను పెట్టుకుని నులిమి వేసేందుకు ప్రయత్నించాడని, అంత దారుణంగా పోలీసులు హత్య చేసేందుకు ప్రయత్నించిన డీఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలంటూ నగరంలోని గాంధీబొమ్మ కూడలి నుండి విఆర్సీ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. ఈ తరుణంలో పోలీసులు బీజేపీ నేతల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పలువురు నాయకులపై సీఐ చేయి చేసుకున్నారు. ఈ తరుణంలో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత చోసుచేసుకుంది. కొంతమంది బీజేపీ నేతలు తమ ఫోన్లలో వీడియోలు చిత్రీకరిస్తున్న సమయంలో పోలీసులు ఆఫోన్లను లాక్కుని పగలకొట్టారు. నశించాలి నశించాలి పోలీసుల అరాచకం అంటూ పెద్దఎత్తున్న బీజేపీ నేతలు గాంధీబొమ్మ సెంటరల్లో రోడ్డుపై బైటాయించారు. వైసీపీ పార్టీకి పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని బాహాటంగా నినాదాలు చేశారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు తెలియచేసేందుకు సీఎంని కలిసేందుకు ప్రయత్నించగా డిఎస్పీ, ఆయనతోపాటు ఉన్న పోలీసులు సురేష్‌ని, జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్ ఇతర బీజేపీ నాయకులను తీవ్ర చిత్రహింసలకు గురిచేయడం జరిగిందని కర్నాటి. ఆంజనేయరెడ్డి విలేఖరులకు వివరించారు. ఆ రోజు పోలీసులు వ్యవహరించిన తీరు ప్రపంచ మంతా చూసిందన్నారు. మే 25, 2020లో అమెరికాలో జార్జిఫ్లాయిడ్ అనే ఒక నల్లజాతి యువకుడిని అక్కడ ఉండే పోలీసులు గొంతు నొక్కుతున్న సమయంలో నాకు ఊపిరి ఆడడంలేదన్నాడని, అలాంటి ఘటనే కావలిలో మొగరాల. సురేష్ విషయంలో డిఎస్పీ వెంకటరమణ ప్రవర్తించిన తీరు అంతకంటే కిరాతకంగా పునరావృత్తం అయిందని మండిపడ్డారు. అమెరికాలో ఆ యువకుడు మరణిస్తే పోలీసుల ఉద్యోగాల నుండి తొలగించారని, ఇక్కడ ఇంకా డీఎస్పీ ఉద్యోగ విధులను నిర్వర్తిస్తుండడం దురదృష్టకరన్నారు. మరో నిమిషం సురేష్‌ను అలాగే పట్టి ఉంచిఉంటే ఆయన ప్రాణాలు కోల్పోయేవాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మానవహక్కుల సంఘం సుమోటోగా డీఎస్పీపై కేసు స్వీకరించాలన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి, వారిపై ప్రేమ, ప్రజాస్వామ్యం, విలువల పట్ల విశ్వాసం ఉన్నా వెంటనే కావలి డిఎస్పీ, సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేయాలన్నారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ఓబీసీలు అందరు జగన్, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతారని వారు హెచ్చరించారు. ఈ నిరసనలో రాష్ట్ర నమామి గంగ ప్రముఖ్ మిడతల. రమేష్, రఘునాధ్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టె. శ్రీనివాసులు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా, అశోక్‌నాయుడు, లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్ దాసరి. ప్రసాద్, జిల్లా కార్యదర్శి కాయల. మధు, జిల్లా ఉపాధ్యక్షుడు నరసిం హనాయుడు, చిలకపాటి. శ్రీనివాసులు, బాలయ్యగౌడ్, ఎంసీ. పెంచలయ్య, ఓబీసీ నాయకులు పెంచలప్రసాద్, వినయ్‌నారాయణ, ధనంజయ్‌నాయుడు, చిలకా. ప్రవీణ్ భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధీ కూలీలకు ప్రత్యేక సౌకర్యాలు



**సైదాపురం మే 15 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధీ పథకంలోని కూలీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని డ్వామా పీడి వెంకట్రావ్ తెలిపారు. మండల పరిధిలోని గిద్దలూరు పంచాయితీ పరిధిలో ఉన్నపనసారెడ్డిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధీ పథకం ద్వారా నిర్వహిస్తున్న చెరువు పూడిక తీత పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొలతల ప్రకారం పనిచేపించి ప్రతి ఒక్కరికి 272 రూపాయాలు గిట్టుబాటు అయ్యే విధంగా చెయ్యాలని అన్నారు. ఉదయం 6 నుండి పది వరకు పని నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ఎండ త్రీవత దృష్టిలో ఉంచుకొని పని వద్ద సౌకర్యాలలో భాగంగా నీడనిచ్చే షెల్టర్లు, త్రాగునీటి సదుపాయం, ఒఆర్ఎస్ ప్యాకిట్లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. జాబ్‌కార్డులు కలిగిన కూలీలకు అవగాహన కల్పించి ఉపాధీ పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎపిఒ మురళీ, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు



**సైదాపురం మే 15 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమపథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను పరిశీలించి పలు రికార్డులు తనీఖి చేశారు. గ్రామ సచివాలయాలలో విదులు నిర్వహిస్తున్న అదికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. సమయపాలన తప్పనిసరిగా పాటించి విదులలో నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. అనంతరం తుమ్మల తలుపూరు పంచాయితీ పరిధిలోని చెర్లోపలి ల్లి గ్రామంలో నాడు-నేడు పథకం ద్వారా జరుగుతున్న పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎఇ మృణాలిని, ఎంఇఒ దయాకర్‌రావు, తదితరులున్నారు.

## ప్రకృతి ప్రసాదించిన వనరులు నాశనం కాకుండా కాపాడుకోవాలి



**కావలి రూరల్, మే 15 ప్రభాతవార్త:** ప్రకృతి ప్రసాదించిన వనరులను నాశనం కాకుండా కాపాడుకోవాలని అటవీ క్షేత్రాధికారి వై.మోహన్‌రావు పిలుపునిచ్చారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట బీచ్‌లో సోమవారం గ్రామస్తులు, పర్యాటకులకు కరపత్రాలు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారి మోహన్‌రావు మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. మానవ మనుగడకు ప్రకృతి ప్రసాదించిన వనరులను నాశనం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. నీటిని ఆదా చేయాలన్నారు. ఎనర్జీని ఆదా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది, గ్రామస్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీలకు దరఖాస్తులు చేసుకోవాలి

**కావలి రూరల్, మే 15 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధి ముసునూరులోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా వున్న సీట్లకు విద్యార్థినిలు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ యం.శ్యామ్‌సుధాకర్ తెలిపారు. పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశానికి 3వ తరగతిలో 40 సీట్లలో 32 సీట్లు ఎస్టీకి, 5 సీట్లు ఎస్సీకి, 2 సీట్లు బిసికి, ఒక సీటు ఓసికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బ్యాగ్‌లాగ్ సీట్లు 4వ తరగతిలో 26 సీట్లు, 5వ తరగతిలో 29 సీట్లు, 6వ తరగతిలో 26 సీట్లు, 7వ తరగతిలో 3 సీట్లు వున్నాయని తెలిపారు. 4వ తరగతి నుండి 7వ తరగతి వరకు వున్న బ్యాక్‌లాగ్ సీట్లు కేవలం గిరిజన విద్యార్థినులకు మాత్రమే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థినులు ఈ నెల 30వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థినుల ఎంపిక నెల్లూరులోని ఐటిడిఎ పివో కార్యాలయం నందు లాటరీ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9440311085, 8555092384 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ట్రంకురోడ్డులో దిచక్రవాహనంపై పడిన కరెంటు తీగ !
## చోదకులు కేకలు వేస్తూ బండివొదిలేసి పరుగులు !!
## తృటిలో తప్పిన ప్రమాదం...విద్యుత్ శాఖపై విమర్శలు



**కావలి, మే 15 ప్రభాతవార్త** : కావలి పట్టణ ట్రంకురోడ్డు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సోమవారం సాయంత్రం జనం రద్దీగా వున్న సమయంలో ఇద్దరు యువకులు మోటార్‌బైక్ మీద వెళ్తుండగా కరెంటు తీగ తెగి వారి మీద పడింది. ఒక్కసారిగా ఈ ఇద్దరు యువకులు కేకలు వేస్తూ బండి కింద పడేసి పరుగులు తీసిన వైనం భయానక వాతావరణాన్ని కల్గించింది. అక్కడ రాకపోకలు సాగిస్తున్న వారంతా పరుగులు తీశారు. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆ వైరును ప్రైవేట్ వ్యక్తుల చేత పక్కన పడేయించారు. తృటిలో ప్రమాదం తప్పడంతో అక్కడ గుమికూడిన వారంతా ఊపిరిపీల్చుకున్నారు. విద్యుత్ శాఖ పనితీరుపై విమర్శలు గుప్పించారు. ప్రాణభయంతో పరుగులు తీసిన యువకులు ఊపిరిపీల్చుకొని క్రింద పడేసిన ద్విచక్రవాహనాన్ని తీసుకొని వెళ్లారు. తెగిపడిన కరెంటు వైరులో విద్యుత్ ప్రసరించి వుండి వుంటే ఎంతో మంది బలయ్యేవారని ప్రచారం సాగింది. ఈ సమయంలో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

## జయజయ ధ్వానాలతో ఆంజనేయస్వామికి నాగవల్లార్చన



**జలదంకి, మే15, ప్రభాతవార్త:** హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగ రెండవరోజు సోమవారం జలదంకిలో వేంచేసియున్న అభయాంజనేయస్వామికి సహస్రనాగమ ల్లార్చన భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత భక్తిశ్రద్దలతో జరిగింది. ఆలయ అర్చకులు తిరువేంగళాచార్యులు సాంప్రదాయ భద్దంగ అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించగ భక్తులు చూచి తరించారు. కాయకర్పూరం సమర్పించి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. మద్యాహ్నం దండ బ్రదర్స్ ఆద్వర్యంలో భారీఅన్నదానం జరిగింది అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్ద ప్రసాదాలు స్వీకరించి భోజనం చేశారు. సాయంత్రం సాస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జలదంకి భక్తమండలి వారు ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ ఆలయ కమిటివారు పకడ్బందీఏర్పాట్లుచేసి ప్రశంశలందుకున్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వితరణ-రూ.లక్ష అందజేత



**కోవూరు, మే 15ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు అన్ను పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ గతంలో మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబాన్ని తమవంతుగా దుకునేందుకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తమవంతుగా ముందుకు వచ్చారు. సోమవారం వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు నగదును తమ తండ్రి ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ కె. దినేష్‌రెడ్డి, పడుగుపాడు ఉపసర్పంచ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## ప్రసన్నను అభినందించిన రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు



**కోవూరు, మే 15ప్రభాతవార్త :** వైసీపీ రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి సోమవారం రాధాకృష్ణ అతిథి గృహంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని పూలమొక్కతో అభినందించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌రెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ కె. దినేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వేరుశెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 15ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్‌కు సంబంధించి వేరుశెనగ సాగు చేసే రైతులకు 300 మినీ కిట్స్‌ను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఆసక్తి గల రైతులు సంబంధిత మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ కదిరి లేపాక్షి రకానికి చెందిన ఈ విత్తనం ఆకుమచ్చ , వైరస్ తెగుళ్ల , రసం పీల్చే పురుగులైన తామర పురుగులను తట్టుకుంటుందన్నారు. 70 శాతం గింజ శాతంతో , 51 శాతం నూనెతో , ఎకరాకు 14 క్వింటాళ్ల వరకు ఈ రకం అదిక దిగుబడిని ఇస్తుందన్నారు. కోవూరు సబ్ డివిజన్ పరిధిలోని విడవలూరు మండలానికి 260 కిట్లు, బుచ్చికి 20 కిట్లు, సంగంఉక 20 కిట్లు ఇవ్వడం జరిగిందని, ఆయా మండలాల్లో ఆసక్తి గల రైతులు సంబంధిత వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు.

## మతఛాందస్తవాదులకు కర్ణాటక ప్రజల తీర్పు చారిత్రాత్మకం

**బిట్రగుంట, మే 15 ప్రభాతవార్త:** దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసి అధికారంలోకి రావాలనే మతతత్వ పార్టీలకు కర్ణాటక రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారని రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్‌బాబు చెప్పారు. మండల కేంద్రమైన బోగోలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్రమోడీతో పాటు 128 మంది ఆ పార్టీ అగ్రనేతలు కర్ణాటకలో 12 రోజుల పాటు 19 బహిరంగ సభలు, ఆరు భారీ రోడ్‌షోలు చేసి ప్రజల్ని మభ్యపెట్టినా ఓటర్లు నిర్భయంగా మతతత్వ పార్టీ శక్తులను ఓడించారన్నారు. దీంతో మోడీ మ్యాజిక్, మతం మ్యాజిక్ రెంటికి ప్రజలు షాక్ ఇచ్చారన్నారు. కర్ణాటక ప్రజల తీర్పుతో దేశంలోనే రాజకీయపరంగా పెనుమార్పులు రానున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల తీర్పు తిరిగి జీవం పోసిందన్నారు. ఇకనైనా ప్రజల్ని మభ్యపెట్టి కుహనా రాజకీయాలు చేసే వారికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్ర, తెలంగాణాలో కూడా కాంగ్రెస్ తిరిగి జీవం పోసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు.

## విద్యార్దులకు సమ్మర్‌క్యాంపు



**ఉదయగిరి మే 15 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని గ్రందాలయం శాఖ నందు ఎస్‌కె హర్షియా బిఇడి ఆద్వర్యంలో విద్యార్దిని విద్యార్దులకు సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్దులకు కథలు, జనరల్ నాలెడ్జి, డ్రాయింగ్ గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంధాలయానికి పంపి సమ్మర్ క్యాంపును వారంలో నాలుగురోజులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో లైబ్రరియన్ షేక్ ఫజిల్లా పాల్గొన్నారు.

## మండల కార్యాలయానికి కొత్త హంగులు



**ఉదయగిరి మే 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగి రిలోని ఎంపిడిఒ కార్యాలయ ంలో ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి ఆద్వర్యంలో సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మండల కార్యాలయాన్ని కొత్త హంగులతో కార్యాలయానికి వచ్చే వారికి ఇబ్బంది లేకుండా వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని సదుపాయాలు కల్పించుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో కార్యాలయం ముందుబాగానా మొక్కలు నాటించి ప్రజలకు సేద తీరుటకు తగిన వాతావరణం కల్పిస్తామని తెలిపారు.

## కూల్‌డ్రింక్స్ సేవించి వ్యాధుల బారినపడొద్దు



**కావలి, మే 15 ప్రభాతవార్త** : ప్రజలు వేసవి తాపం తీర్చుకునేందుకు కూల్‌డ్రింక్స్ తాగుతున్నారని ఇవి ఆరోగ్యానికి హానికరమని కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు, పలు సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి పట్టణ ట్రంకురోడ్డు రైతు బజారు వద్ద సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదచారులకు మజ్జిగ అందజేసి మాట్లాడారు. సినీ గ్లామర్ హీరో, హీరోయిన్ల అద్భుత వీన్యాసాలతో, టివి వ్యాపార ప్రకటనలకు ఆకర్షితులై ప్రజలు విషపూరిత రసాయినాలతో కూడిన కూల్‌డ్రింక్స్‌ని తాగుతూ ఆరోగ్యాన్ని దెబ్బతీసుకుంటున్నారని డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కూల్‌డ్రింక్స్ సేవించడం వల్ల అనేక వ్యాధులు సోకుతాయన్నారు. అందుచేత కూల్‌డ్రింక్స్‌కు బదులుగా పండ్ల రసాలు, నిమ్మరసం, చెరుకు రసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ, పానకం, గంజి, రాగి అంబలి తదితర సహజ పానీయాలు సేవించడం ద్వారా ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, పోటాషియం తదితర పోషక విలువలు శరీరానికి ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ నేస్తం స్వచ్ఛంద సంస్థ దంపతులు రాజశేఖర్, రాజేశ్వరిలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ మజ్జిగ పంపిణీకి దాతలుగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి ట్రజరర్ టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరాం, కందికట్టు నారాయణ, దాత రాజశేఖర్, జెవివి బాధ్యులు ఎస్.కె.ఖాదర్‌బాషా, కళ్యాణి, మల్లికార్జునరావు, హరిశ్చంద్రారెడ్డి, గునకల శివయ్య, కల్లయ్య, జాన్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అధికారాలను కాలరాస్తున్న యంపిడిఓ.
## పలువురు సర్పంచిల ఆరోపణ



**కలిగిరి, మే15, ప్రభాతవార్త;** ప్రభుత్వం పంచాయితీలకు అధికారాలు కల్పించి సర్పంచిలకు గౌరవప్రదమైన అధికారాలు కల్పిస్తే కలిగిరి యంపిడిఓ పంచాయితీ అధికారాలను కాలరాస్తున్నారని కలిగిరి మండలంలోని పలువురు సర్పంచిలూరోపించారు. సోమవారం కలిగిరి యంపిడిఓ కార్యాలయానికి చేరుకున్న తెలుగుదేశంపార్టీకి చెందిన పలువురు సర్పంచిలు, మండల నాయకులు యంపిడిఓకి అర్జీఅందజేశారు. ఈసందర్భంగా రావులకొల్లుసర్పంచి పూసల వెంగపనాయుడు విలేఖర్లతో మాట్లాడుతూ పంచాయితీలకు సంభందించి ఉపాదిపనులకు పంచాయితీ తీర్మానాలు తీసుకుంటున్న మండల అధికారులు ఉపాది పనులకు సంభందించి వారిష్టమొచ్చిన పీల్డ్ అసిస్టెంట్లను పెట్టుకుంటున్నారని సర్పంచిలకు కనీసం సమాచారమైనా ఇవ్వడం లేదంటున్నారు. సర్పంచిలు ప్రతిపాదించిన వ్యక్తులను ఫీల్డ్‌అసిస్టెంట్లుగా పెట్టమంటే తమ ఇష్టవచ్చిన వారిని పెట్టుకుంటామని బదులిస్తున్నారన్నారు. రావులకొల్లు పంచాయితీలో గతంలో పనులు చేయకుండానే లక్షలాదిరూపాయలు సర్పంచిలకు తెలియకుండానే బిల్లులు చేసుకున్నారన్నారు. టిడిపి కలిగిరి మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాగంటి జైరామిరెడ్డి మాట్లాడుతూ యంపిడిఓ వ్యవహరిస్తున్న తీరు భాదాకరంగా ఉందన్నారు. పోలంపాడులో సంవత్సరానికిఒక పీల్డ్‌అసిస్టెంట్నుఉ మారుస్తున్నారని ఏపినాపికి పెద్దకొండూరు పంచాయితీలకు పీల్డ్ అస్టింట్లను పెట్టలేదన్నారు. పనులులేక ఉపాది కూలీలు వలస పోతున్నారన్నారు. జిల్లాకలెక్టరైనా స్పందించి యంపిడిఓపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కొండాపురం, మే 15 ప్రభాతవార్త:** మండలంలోని విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకొని వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారి జ్యోతికొండయ్య తెలిపారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం కొండాపురం శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేసుకోకుండా ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ జిల్లా ఎన్నికల్లో విజయం సాధించిన కావలి 'కలికి'
## పాతవూరు కలికి నివాసం వద్ద సంబరాలు



**కావలి, మే 15 ప్రభాతవార్త:** సోమవారం ప్రకటించిన రెడ్‌క్రాస్ జిల్లా ఎన్నికల ఫలితాలలో కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి, ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యుడు, గుప్తదానాల దాత, సేవాతత్పరుడు కలికి శ్రీహరిరెడ్డి విజయం సాధించారు. దీంతో కావలి పాతవూరులోని 4వ వార్డులో కలికి అంతరంగిక మిత్రుడు కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చారు. స్వీట్స్ పంపిణీ చేశారు. ఇదే సమయంలో ఆ వార్డులో కుట్టుమిషన్ల పంపిణీకి హాజరైన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మిని కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి కుమారుడు శ్రీపవన్‌లు కలిశారు. శ్రీహరిరెడ్డి విజయం గురించి తెలియజేశారు. ఆమెకు స్వీటు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి తొలిసారిగా తాను రెడ్‌క్రాస్ ఎన్నికల్లో ఓటు వినియోగించడం జరిగిందని ఆ ప్యానల్ విజయం సాధించడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. కలికి విజయం పట్ల ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పొనుగోటి అనూరాధ, మండలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేత



**నెల్లూ రు అర్బన్, మే15, ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో బిజెపి బీసీనేత పట్ల అనుచితంగా వ్యవహరించిన కావలి డిఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు బిజెపి నేతలు మిడతల రమేష్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఫణిరాజు, చికల ప్రవీణ్‌కుమార్‌లు ఫిర్యాదు చేశారు. దేశంలో ఎక్కడా కూడా ఒక రాజకీయపార్టీ నేతని పోలీసులు కాలమధ్యలో ఇరికించి హింసించలేదని, ఇది మానవ హక్కుల ఉల్లంఘన అవుతుంది. అప్రజాస్వామికంగా వ్యవహరించిన కావలి డిఎస్పీని విధులు నుంచి తొలగించాలని ఈ సందర్భంగా మిడతల రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండబిట్రగుంట నుండి రాజశ్యామల యాగాన్ని వీక్షించేందుకు ప్రత్యేక బస్సు ఏర్పాటు

**బిట్రగుంట, మే 15 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణలో భారతీయ సంస్కృతి సనాతన ధర్మ పరిరక్షణార్థం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అష్టోతర శత కుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శనం సహిత శ్రీ లక్ష్మీ మహాయజ్ఞాన్ని వీక్షించి పాల్గొనేందుకు కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి మంగళవారం ప్రత్యేక ఆర్టీసి సర్వీసు భక్తుల్ని తీసుకెళ్లేందుకు ఉచితంగా ఏర్పాటు చేశామని దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణలు తెలిపారు. విజయవాడలోని ఇందిరా స్టేడియంలో ఈ నెల 12 నుండి 17వ తేది వరకు ఈ యాగం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో పాల్గొనే వారు 16వ తేది ఉదయ 6 గంటలకు కల్లా దేవస్థానం వద్దకు తరలిరావాలని వీరికి అల్పాహారం, భోజన సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఈనెల 30,31 తేదిలలో ఏపి స్టేట్ ఓపెన్ చదరంగం పోటీలు




బుచ్చి మే 15 ప్రభాతవార్త ఈనెల 30,31 తేదిలలో కోవూరులో నిర్వహించబోయే ఏపి స్టేట్ ఓపన్ చదరంగం పోటీలకు సంబంధించి బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుచ్చిరెడ్డిపాళెం స్పోర్ట్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వై దేవదానం మరియు రాజేంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం స్థానిక శ్రీచైతన్యస్కూల్ లోని నెల్లూరు చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంజుల కూడా పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఔత్సాహిక చదరంగం క్రీడాకారులు 9848147889 నెంబర్‌ను సంప్రదించాలని నెల్లూరు చెస్ అసోసియేషన్ కార్యదర్శి మస్తాన్‌బాబు తెలిపారు.ఈపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు 55555 రూపాయాలు నగదు బహుమతి మరియు 104 బహుమతులను అందజేస్తామని తెలిపారు.

## సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం



**కోవూరు, మే 15ప్రభాతవార్త :** ఏపీజేఏసీ అమరావతి మూడవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సమస్యలు ప్రభుత్వానికి చెబుదాం కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం ఏపీ జేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోవూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శాఖ అసోసియేట్ చైర్మన్ శరత్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. 71 రోజులుగా ఉద్యమం చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేలు , ఎంపీలకు వినతిపత్రం ఇచ్చి వారి ద్వారా అయినా ప్రభుత్వానికి సమస్యను విన్నవించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నెల్లూరు టీమ్ సభ్యులు మురళీధర్ , బుజ్జయ్య, మునీంద్ర, రఫీ, చైతన్య, శ్రీకాంత్ చిన్నయ్య, రమణయ్య, రాజేష్, రవీంద్ర, సత్యంలు ఉన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



**నెల్లూరు అర్బన్,మే15,ప్రభాతవార్త**కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న బందిపోటులా తయా రయి అక్రమంగా గ్రావెల్,ఇసుక తవ్వకాల్లో నిమగ్నమై ఉన్నారని కోవూరు ప్రసన్న చేసిన అక్రమాలన్నీ బయటపెట్టి ప్రజలతో చెప్పులతో కొట్టించే రోజులు దగ్గం పడ్డా యని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి కిషోర్ తెలిపారు.రానున్న రోజుల్లో జనసేన పార్టీ తరుపున కోవూరులోనియో జకవర్గంలో జరుగుతున్న అక్రమంలో ఆగడాలను బయటపెడతామని కన్నబిడ్డల్లా చూసుకోవాల్సిన ప్రజలకు అవస్థలపాలు చేస్తున్న ప్రసన్న నిజస్వరూపాన్ని బయటపెట్టి రానున్న రోజుల్లో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కిషోర్‌తో సమంత్,హేమచంద్ర యాదవ్,నారాయణ,శరవణ ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ధిష్ట గడువులోపు స్పందన పరిష్కారాలను అందించండి

నెల్లూరు కార్పొరేషన్,మే15,ప్రభాతవార్త ప్రజాసమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు.కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశమందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ కార్యక్రమంలోభాగంగా ప్రజల నుండి వచ్చిన 23ఫిర్యాదులను కమిషనర్‌కు సంబంధిత విభాగం అధికారులు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు.అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.స్పందన కార్యక్రమంలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్,జూమ్ మీటింగ్ నిర్వహించి పనితీరును మెరుగుపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.అన్ని డివిజన్లో జనావాసాల మధ్య సంచరిస్తున్న పందులు ప్రమాదకరంగా మారిన వీధి కుక్కల నియంత్రణకు తగినచర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను కమిషనర్ ఆదేశించారు.స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమై న పరిష్కారాన్ని సూచించిన గడువులోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కమిషనర్ కోరారు.

## జూన్ 12లోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మనబడి,నాడునేడు పనులు పూర్తిచేయాలి

**నెల్లూరు అర్బన్,మే15,ప్రభాతవార్త** పాఠశాలల పున:ప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలల్లో నాడునేడు పనులు పూర్తి కావాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను సోమవారం ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు,ఎంఈఓలు,ఇంజనీరింగ్ అధికారులు,సచివాలయ వెల్ఫేర్లు,ఇంజనీరింగ్ అసిసెంట్లతో వారాంతపు ప్రగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12లోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మనబడి, నాడునేడు పనులు పూర్తి చేసి ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు వేగంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని,సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి,జిల్లా పంచాయతీ అధి కారి సుస్మిత,ఆర్డబ్ల్యూఎస్ రంగవరప్రసాద్,ఈఈ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రలేని రాత్రులు గడుపుతున్న జగన్




**నెల్లూరు మే 15, ప్రభాతవార్త-వైద్యం** యువనేత నారా.లోకేష్ చేపట్టిన పాదయాత్రకు వస్తున్న స్పందన చూసిన సీఎం జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం సోమవారం నాటికి వందరోజులు పూర్తి అయిన తరుణంలో నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో దానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీని నగరంలోని గాంధీబొమ్మ కూడలి నుంచి ఆత్మకూరు బస్టాండు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిపోతుందన్నారు. ఆయన పర్యటిస్తున్న నియోజకవర్గాల్లోని వైసీపీ ఎమ్మెల్యేల వెన్నులో వణుకు పుట్టిస్తోందన్నారు. లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలను లోకేష్ ప్రజలకు తెలియచేస్తున్నాడన్నారు. జగన్ నాలుగేళ్ళలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయకపోవడంతో ఆయన కూసాలు కదులుతున్నాయని విమర్శించారు. టీడీపీలో వచ్చిన పరిశ్రమలన్నీ జగన్ దౌర్జన్యాలకు, బెదిరింపులకు భయపడి పక్క రాష్ట్రాలకు తరలి వెళుతున్నాయని కోటంరెడ్డి ఆరోపించారు. సైకో పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలందరు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ అభివృద్ధి కనపడుతుందని, నగర ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో కనిపించడం లేదన్నారు. మంత్రి అయ్యాక అనిల్ కోట్లాది రూపాయలు సంపాదించుకోవడానిరి సరిపోయిందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో అనిల్‌కు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్లపాక.అనూరాధ, నగర అధ్యక్షుడు మామిడాల.మధు, మాజీ కార్పొరేటర్లు, బీసీ నేతలు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు హాజరయ్యారు.

## స్పందన అర్జీదారులకు అన్నదానం అభినందనీయం




**కావలి, మే 15 ప్రభాతవార్త** ప్రతి సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు భో జన ఏర్పాట్లు కల్పించడం ఎంతైనా అభినంద నీయమని రామాయపట్నం పోర్టు స్పెషల్ డి ప్యూటీ కలెక్టర్ పద్మావతి తెలిపారు. సోమ వారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన ప్యాకెట్లను ఆమె స్పందన అర్జీదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డివిజన్ కేంద్రంలో జరిగే స్పందనకు దూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల ఆకలి తీర్చాలన్న ఆలోచన కావలి ఆర్డీవో శీనానాయక్‌కు రావడం, దానిని రెడ్‌క్రాస్ అమలు చేయడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. ఈ రోజు భోజన దాత రొటేరియన్ తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది, అంబేద్కర్ ధర్మ పోరాట సమతి అధ్యక్షులు మల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే తెలుగుదేశంకు బలం- ప్రజలకోసమే యువగళం



**వింజమూరు,మే15ప్రభాతవార్త:** ప్రజలే తెలుగుదేశంకు బలమని ప్రజలకోసమే యువగళం రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా నడుస్తుందని టిడిపి ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకటరామారావ్, కంభం విజయరామిరెడ్డి , జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్‌లు పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండల కేంద్రమైన చెన్నకేశవస్వామి ఆలయం వద్ద నుండి వెంకటేశ్వ రస్వామి ఆలయం వరకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సంఘీభావ పాదయాత్ర చేపట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అరాచకపాలనను ఇంటికి పంపేందుకు ప్రజలు సన్నద్ధం కావాలన్నారు. ఇప్పటికే యువగళం 34నియోజకవర్గాల్లో సుమారు 1300కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా సాగుతుందన్నారు. పాదయాత్ర జరిగే ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా వస్తూ సైకో పాలన పోవాలి- సైకిల్ పాలన రావాలంటూ నినదిస్తున్నారన్నారు. వింజమూరులో చేపట్టిన సంఘీభావ యాత్రకు నియోజకవర్గం లోని 8మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలిరావడం ప్రస్తుత పాలనపట్ల ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి కక్షపూరితమైన విధానాన్ని అనుసరిస్తూ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈరాష్ట్రంలో అధిక ధరలు, ఇసుకదోపిడీ, ప్రభుత్వ భూములు దోపిడీ ఇలా ఎన్నోఅక్రమాలకు నిలయంగా ప్రస్తుత పాలన ఉందన్నారు. ఈపాలనను సాగనంపేందుకు ప్రజలు సన్నిద్ధం కావాలన్నారు . ప్రతినత్యం అసత్య ప్రచారాలతో ప్రజలను మ భ్యపెడుతూ ఏ మాత్రం అభివృద్ధి లేకుండా సాగుతుందన్నారు. ఎటుచూసినా దాదులు, అక్రమ కేసులు ఇలా ప్రతినిత్యం ఏదో ఒకచోట జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు కానీ అవినీతిమయమైందన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్‌గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసులు, గూడా నరసారెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, గురజాల వెంకటరమణయ్య, గురజాలవాసు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేయడం ప్రశంసనీయం




కావలి, మే 15 ప్రభాతవార్త పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళలకు కుట్టుమిషన్లు వితరణ చేయడం ఎంతైనా ప్రశంసనీయమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి తెలిపారు.కావలి పట్టణ పాతవూరు 4వ వార్డులో లక్షిత పాఠశాల ఆవరణలో సోమవారం శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు 9 కుట్టుమిషన్లు ఎమ్మెల్యే సతీమణి చేతుల మీదుగా అందజేశారు. ప్రవాస భారతీయుల దాతృత్వంతో ఈ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆదిలక్ష్మి మాట్లాడారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు ముందుకొచ్చి పేదలకు సేవ చేయాలన్నారు.ఈ కుట్టుమిషన్లు అందజేయడం వల్ల ఆ పేద మహిళలు జీవనాధారం మెరుగుపర్చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పొనుగోటి అనూరాధ, మండలి కృష్ణారావు, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి, మహిళలు, ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మికి స్వాగతం పలికారు.

## ఆత్మకూరు టిడిపిలో భగ్గుమన్న విభేదాలు



**ఆత్మకూరు,మే15ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,యువతనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 1250కిలోమీటర్లు మైలురాయిదాటి సోమవారం నాటితో 100వరోజు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రకు మద్ధతుగా చేపట్టిన కార్యక్రమాల్లో ఆత్మకూరు తెలుగుదేశంపార్టీలో ఉన్న వర్గవిభేదాలు మరోసారి బయటపడ్డాయి. రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు ఆధ్వర్యంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు సోమవారం సాయంత్రం దేపూరు నుండి అశ్వనీపురం, నువ్వురుపాడు , ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. మరో వైపు సోమవారం ఉదయం ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి , రాష్ట్ర తెలుగుమహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి సారథ్యంలో తెలుగుతమ్ముళ్ళు అభయాంజనేయస్వామి ఆలయం వద్ద 108కొబ్బరికాయలు కొట్టి మోటర్‌బైక్ ర్యాలీతో నెల్లూరుపాళెం, బిఎస్ఆర్ సెంటర్‌మీదుగా ఆత్మకూరు బస్టాండుకు చేరుకున్నారు. మొత్తంగా యువగళం పాదయాత్రకు మద్ధతుగా స్థానిక తెలుగుదేశంపార్టీలో రెండువర్గాలు పోటాపోటీగా ఈయాత్ర నిర్వహించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆత్మకూరు టిడిపి రాజకీయాల్లో కీలకంగా ఉన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి టిడిపికి గుడ్‌బై చెప్పి వైసిపి తీర్థం పుచ్చుకోవడం, స్థానికంగా ఉన్న టిడిపిలో ఉన్న నాయకుల్లోనే ఆధిపత్య పోరుతో రెండువర్గాలుగా విడిపోయి పార్టీ కార్యకలాపాలను చేపట్టడం తెలుగుతమ్ముళ్ళకు నిరుత్సాహాన్ని కల్గిస్తోంది. ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం రాజకీయాల్లో రానున్న రోజుల్లో ఈ వర్గ విభేదాలు ముదిరే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. గూటూరు మురళీకన్నబాబు సారధ్యంలో నిర్వహించిన పాదయాత్రలో టిడిపి రాష్ట్ర నాయకులు దావా పెంచలరావ్, ఆత్మకూరు మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ చంద్రా వెంకటసుబ్బానాయుడు, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికి వెంకటేశ్వర్లు నాయుడు , సంగం, మర్రిపాడు మండలాల టిడిపి కన్వీనర్‌లు శ్రీనివాస్‌యాదవ్, ఆరికట్ల జనార్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. తుమ్మలచంద్రారెడ్డి, పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోటర్‌బైక్ ర్యాలీలో ఆత్మకూరు పట్టణ ,రూరల్ టిడిపి నాయకులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఎన్నికల్లో సేవా ప్యానెల్ ఘన విజయం





**నెల్లూరు మే 15, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో ఎంతో ఉత్కంఠతను రేపిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి .చంద్రశేఖర్‌రెడ్డి సేవా ప్యానెల్ వర్గం ఘన విజయం సాధించింది. మూడేళ్ళ పదవీకాలం 2023 ఫిబ్రవరి 2వ తారీఖు నాటికి ముగిసింది. అనంతరం రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ ఆదేశాలతో రెండునెలలపాటు జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో) వెంకటనారాయణమ్మ ప్రత్యేకాధికారిగా పాలన సాగింది. అనంతరం గత ఏప్రిల్ నెల 2 తారీఖున ఎన్నికలు నిర్వహించారు. 34మంది సభ్యులు మేనేజింగ్ కమిటీ సభ్యులుగా పోటీపడ్డారు. ఇందులో సేవా ప్యానెల్ తరపున ఎమ్మెల్సీ పర్వతరెడ్డి వర్గం 15మంది సభ్యులతో పోటీకి దిగారు. అప్పటి జిల్లా సహకారశాఖాధికారి తిరుపాల్‌రెడ్డి ఎన్నికలు నిర్వహించారు. దీంతో అవతలి వర్గానికి చెందిన న్యాయవాది మక్కెన.అంకయ్య చౌదరి తదితరులు ఎన్నికలు నిబంధనావళికి విరుద్ధంగా జరిగాయని కోర్టుకు వెళ్ళారు. పరిశీలించిన కోర్టు ఎన్నికల కౌంటింగ్ నిర్వహించవద్దని తీర్పు చెప్పడంతో కౌంటింగ్ ఆగిపోయింది. సుమారు ఒకటిన్నర నెల కౌంటింగ్ ఆగిపోయింది. అయితే గత శనివారన కోర్టు తుది తీర్పుకు లోబడి కౌంటింగ్ నిర్వహించుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రస్తుత జిల్లా సహకారశాఖాధికారి సుధాభారతి కౌంటింగ్‌ను సోమవారం నిర్వహించారు.

**16రౌండ్లలో వారిదే ఆధిక్యత** జిల్లాలో 7,700ఓట్లు ఉండగా 4001 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అందుకు సంబంధించి మద్రాస్ బస్టాండు వద్ద ఉన్న రెడ్‌క్రాస్ కార్యాలయంలో 10టేబుళ్ళు ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్‌కు 25 ఓట్లు చొప్పున కేటాయించారు. ఒక్కో రౌండ్ 250 ఓట్లు చొప్పున మొత్తం 16 రౌండ్లు ఏర్పాటు చేశారు. లెక్కించిన ప్రతి రౌండ్లో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి సంబంధించిన సేవా ప్యానెల్ సభ్యులు 15మంది తమ ఆధిక్యాన్ని కొనసాగించారు. ప్రతి రౌండ్‌లో అవతలి పక్షం మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది.

**గెలుపొందిన సభ్యులు** సేవా ప్యానెల్‌కు చెందిన పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డితోపాటు మలిరెడ్డి.కోటారెడ్డి, ఎమ్వీ.సుబ్బారెడ్డి, గునుపాటి.ప్రసాద్‌రెడ్డి, దాసరి.రాజేంద్రప్రసాద్, యాలమూరి.రంగారావు, బయ్యా.ప్రసాద్, సీహెచ్.జనార్దన్‌రాజు, కల్కి.శ్రీహరిరెడ్డి, వి.విజయకుమార్‌రెడ్డి, డి.సుధీర్‌నాయుడు, జి.ప్రసన్నాంజనేయులు, యడవల్లి.సురేష్, డి.రవిప్రకాష్, సురేష్‌కుమార్‌జైన్‌లు ప్రతి రౌండ్‌లో మెజార్టీ సాధించారు. దీంతో ఎన్నికల నిర్వహణాధికారి, జిల్లా సహకారశాఖాధికారి సుధాభారతి వారికి కోర్టు తీర్పుకు లోబడి గెలుపొందిన సర్టిఫికేట్లు అందచేశారు. దీంతో గెలుపొందిన అభ్యర్థులు సంబరాలు చేసుకున్నారు.

**మరోసారి సేవ చేసే భాగ్యం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి** గతంలో రెడ్‌క్రాస్ జీవిత సభ్యులుగా ఓటేసి తమ ప్యానెల్‌ను గెలిపించారు. ఇప్పుడు అదే రీతిలో మరోదఫా సేవ చేసే భాగ్యం కల్పిస్తూ రెండో దఫా గెలిపించారు. తమకు పదవీ, అధికారాలతో పనిలేదు. గతంలో తాము కరోనా సమయంలో చేసిన సేవలు దేశవ్యాప్తంగా రెడ్‌క్రాస్‌కు పేరు తెచ్చాయి. వరదలు వచ్చినా, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, ఆరోగ్య ఉపద్రవాలు వచ్చినా రెడ్‌క్రాస్ ద్వారా గతంలో కన్నా మరింత ఎక్కువగా సేవలందిస్తామన్నారు. మంచి పేరు నిలబెట్టుకుంటాం, ఓటేసి గెలిపించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వినతిపత్రం



నెల్లూరు అర్బన్,మే15,ప్రభాతవార్త ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియాఉల్‌హక్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్ కలిసి వినతిపత్రం సమర్పించారు.నెల్లూరు ఆటోనగర్ ప్రాంతంలో మైనారిటీ గురుకుల ప్రభుత్వ పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు భవనంలో నడుపుతున్నాము.ఇది చాలా పురాతనమైన భవనం.ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్నందుకు కాలుష్యం ఎక్కువై విద్యార్థులు తరుచూ ఆనారోగ్యానికి గురిఅవుతున్నారు.ఈ పాఠశాలలో సుమారు 250మంది ఉన్నారు.సరైన వసతులు లేవు,ఈ భవనం అద్దె నెలకు లక్షరూపాయలు.వీటి పరిష్కారం కోసం గత ప్రభుత్వం కొత్తూరు అక్కచెరువుపాడులో 10ఎకరాలలో 15కోట్ల రూపాయలతో ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల నూతన భవనం నిర్మాణం చేశారు.80శాతం పనులు పూర్తి అయ్యి 4సంవత్సరాలు గడిచినా నేతన భవనం ప్రారంభించలేదు.గతంలో అనేక సార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది.నేతన భవనం నిర్మించి ఉన్న 3భవనాల్లో విద్యార్థులకు అన్ని వసతులతోపాటు అధ్యాపకుల నివాస గృహాలు నిర్మాణం చేసి ఉన్నారు.కావున దయచేసి త్వరగా చర్యలు తీసుకుని ఈ మైనారిటీ గురుకుల పాఠశాలనేతన భవనాన్ని ప్రారంభించాలని కోరుతున్నాము.మాకు అనుమతి ఇస్తే వీటిలో మా ఫెడరేషన్ తరుపున పనులు ఆగిఉన్న 3భవనాల్లో ఒక భవనం పనులు పూర్తి చేసి విద్యార్థులను నూతన భవనంలో ఉండే విధంగా పూర్తి బాధ్యతతో పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి మొహమ్మద్ ఉమర్,జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షాహుల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనారిటీ అధ్యక్షులు అల్లావుద్దీన్,షాకిర్ తదితరులు పాల్గొన్నారు.